## చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీకి

# అధికారం పగటి కలే..

- బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అధికారం.. 2023 సార్వత్రిక ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం..
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు..
- వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ వ్యాఖ్యలను ఎండగట్టాలి..
- కాంగ్రెస్ హయాంలో రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- వైరా నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెల్లడి..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**




తెలంగాణ ప్రజలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీకి అధికారం పగటి కలగా మిగిలిపోతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. వైరా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు వైరా నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే రాములు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. అనేక దశాబ్దాలుగా దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అభివృద్ధికి చేసింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ఆ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని వ్యాఖ్యలు చేసి తెలంగాణ అన్నదాతలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక వ్యాఖ్యలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి రైతుల బాధలను చూసి చలించిపోయిన కేసీఆర్ రైతాంగ అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతు బీమా, ప్రాజెక్టు నిర్మాణం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ల కొనుగోలు కేసు లో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికి జైలుకు వెళ్ళారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నేటి నుంచి డిసెంబర్ నెల వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. సోమవారం నుంచి రైతు వేదికలలో జరిగే రైతు సమ్మేళనాలను విజయవంతం చేయాలని కోరారు. ఉచిత విద్యుత్ పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ: కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, వై.చిరంజీవి, బానోతు సురేష్, పొన్నగంటి సతీష్ బాబు, పెద్ద బోయిన ఉమాశంకర్ ఎంపీపీలు వేల్పుల పావని, మాలోతు శకుంతల, జడ్పిటిసి నంబూరు కనకదుర్గ ఏం సి చైర్మన్ బి డి కే రత్నం వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ అహ్మద్ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, ఎల్లంకి సత్యనారాయణ, పసుపులేటి మోహన్ రావు, మచ్చా నరసింహారావు మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), తోటకూర పిచ్చయ్య, ముత్యాల సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, అజ్మీర వీరన్న, రావూరి శ్రీను పోట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మర్రి ప్రకాశ్‌కు పితృవియోగం



**చింతకాని, కెరటం న్యూస్**

సీనియర్ న్యాయవాది, జర్నలిస్టు, గాంధీనగర్ కాలనీ పంచాయతీ వార్డు సభ్యుడు మర్రి ప్రకాశ్ తండ్రి మర్రి వెంకయ్య ఆదివారం అనారోగ్యంతో ఆకస్మికంగా మృతిచెందారు. చింతకాని మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన మర్రి వెంకయ్య గతంలో పంచాయతీ వార్డుసభ్యునిగా పనిచేశారు. మర్రి వెంకయ్యకు భార్య కనకమ్మ, కుమారులు దాసు, భాస్కర్, ప్రకాశ్, కుమార్తె దీప ఉన్నారు. మర్రి వెంకయ్య మరణ వార్త తెలియగానే స్థానికులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, తమ సంతాపం తెలిపారు. గాంధీనగర్ కాలనీ గ్రామ సర్పంచ్ కాళంగి లలితడేవిడ్, వార్డుసభ్యులు, స్థానికులు మర్రి వెంకయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు.